



RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ బుధవారం 21-08-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 220 పేజీలు : 4 వెల : రూ 2-00

PUBLISHED : NIZAMABAD WEDNESDAY 21 AUGUST 2024 EDITOR : BYAGAL SRINIVAS VOLUME : 06 ISSUE : 220 PAGES : 4 Rs : 2.00

## సమస్యలను పక్కదారి పట్టించే చర్యలు

### కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి విమర్శలు

కరీంనగర్,ఆగస్టు 20( : అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీ స్కీమ్‌ల హామీలపై చర్చను డైవర్ట్ చేయడానికే విగ్రహాల లొల్లిని తెరపైకి తీసుకొచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల సవాళు ,, ప్రతి సవాళ్లు ప్రజల దృష్టిని మళ్ళించడానికే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతులు ఆందోళన చెందుతుంటే.. మీకు విగ్రహాల సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. విగ్రహాల సవాళ్ళతో ఏమైనా ఉపయోగం ఉందా అని నిలదీశారు. రైతు రుణమాఫీ ఒక బోగస్ అంటూ విమర్శించారు.ఆరు గ్యారంటీ స్కీమ్‌ల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ( **లోకంతీరు**) : రాజీవ్ గాంధీఒక స్ఫూర్తి. 1980 దశకంలోనే దేశానికి సాంకేతిక పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం సోమాజిగూడలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ స్ఫూర్తితో రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు.సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. డిసెంబర్ 9న సచివాల యం లోపల తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాదని పేర్కొన్నారు. అలాగే తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, వి.హనుమంతరావు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేష్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, తదితరులు ఉన్నారు.

# దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ ప్రాణత్యాగం చేశారు: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: దివంగత మాజీ ప్రధానులు నెహ్రు, ఇందిరా, రాజీవ్ గాంధీలు దేశంలో సాగు నీటి ప్రాజెక్టులు కట్టారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1980లో దేశానికి టెక్నాలజీ పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని ప్రశంసించారు. పంచాయతీరాజ్ వ్యవస్థలు రాజీవ్ గాంధీ బలోపేతం చేశారన్నారు. సోమాజిగూడలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, విహెచ్, మేయర్ విజయలక్ష్మి, జగ్గారెడ్డి. పలువురు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పట్టుదలతోనే తెలంగాణ సాధ్యమైందన్నారు. దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత రాజీవ్ కే దక్కుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రాజీవ్ గాంధీ రిజర్వేషన్లు తీసుకొచ్చారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. సచివాలయం ముందు రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామని బిఆర్ఎస్ నేతలు అంటున్నారని, బిఆర్ఎస్ నేతలకు అధికారం పోయినా పొగరు తగ్గలేదని విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమ ముసుగులో బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపణలు చేశారు. భవిష్యత్‌లోనూ బిఆర్ఎస్ నేతలకు అధికారం ఒక కల అని ఎద్దేవా చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కుటుంబాన్ని అవమానిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని రేవంత్ ప్రశ్నించారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని, యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నైతికత, చిత్తశుద్ధిని ప్రశ్నించాల్సిన అవసరం లేదన్నారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 27న సుప్రీంకోర్టులో విచారణ

హైదరాబాద్, ఆగస్టు 20, ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 22లోగా సమాధానం ఇస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ మంగళవార సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఈడీ, సీబీఐ తరఫు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనానికి తెలిపారు. ఈడీ కౌంటర్ అఫిడవిట్ సిద్ధమవుతోందని, 22లోగా దాఖలు చేస్తామని రాజు తెలిపారు.ఈ మేరకు కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 12న సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థల సమాధానం కోరింది. మద్యం పాలసీ కేసులో సీబీఐ, ఈడీ వేర్వేరుగా కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. మార్చి 15న హైదరాబాద్‌లో కవితను ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.



# రైతు రుణ మాఫీ కాకపోతే దరఖాస్తు ఇవ్వండి



### బరాబర్ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తీరుతాం-మంత్రి పొన్నం

హుస్నాబాద్,హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు., ప్రతిపక్షాలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయి. రాష్ట్రంలో రైతాంగం ఆందోళన చెందవద్దు. రైతు రుణమాఫీ అందరికీ చేస్తాం.. ఎవరికైనా రుణమాఫీ కాకపోతే మండల కార్యాలయాల్లో వ్యవసాయ అధికారులను కలిసి అప్లికేషన్ ఇవ్వండి. 2018 డిసెంబర్ 12 కంటే ముందు 2023 డిసెంబర్ 9 తరువాత లోన్ తీసుకున్న వారివి రుణ మాఫీ కాదు. హుస్నాబాద్ సింగిల్ విండో 4000 మంది సభ్యులు ఉంటే 900 మంది మాత్రమే అప్పు తీసుకున్నారు.. 70 శాతం కి పైగా అక్కడి వారికి మాఫీ అయింది. 2 లక్షల పైన రైతు రుణమాఫీ ఉన్న వారికి కొంతమందికి కాలేదు.. వారి దగ్గర పిర్యాదులు తీసుకొని రుణమాఫీ అవుతుంది. బిఆర్ఎస్ హయంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ విడతల వారిగా చేయడానికి 5 సంవత్సరాలు పట్టింది అది తెలంగాణ రైతాంగం మొత్తానికి తెలుసు. మేము ఒకే దశలో రైతు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో లక్ష రూపాయల రుణమాఫీ వరకు 18,260 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. మొదటి దశలో 96 కోట్ల 26 లక్షలు విడుదలయ్యాయి.రెండవ దశ లో లక్ష 50 వేల వరకు రుణమాఫీ ఉన్న వారికి 9436 మంది రైతులకు 87.36 కోట్లు విడుదల అయ్యాయి. మూడవ దశలో 2 లక్షల లోపు రైతు రుణమాఫీ ఉన్న వారికి 7136 మంది రైతులకు 87.06 కోట్లు విడుదల అయ్యాయి. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 34,882 మంది రైతులకు 269.6 కోట్లు రుణమాఫీ పూర్తి అయింది. నియోజకవర్గంలో 70 శాతం మంది రైతులు లోన్ తీసుకున్నారు. ఇందులో రైతు రుణమాఫీ పూర్తి కానీ వారు 2018 డిసెంబర్ 12 కి ముందు ,2023 డిసెంబర్ 9 తరువాత లోన్ తీసుకున్న వారు ఉన్నారు. 2005 -06 లో దేశం మొత్తం ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ మా ప్రభుత్వమే చేసింది. ఇప్పుడు చరిత్రలో దేశంలో ఎక్కడా లేని విధంగా 2 లక్షల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ది. బీఆరెకస్ 10 ఏళ్లలో లక్ష రూపాయల రుణమాఫీ ఎన్ని విడతల్లో చేశారు ..ఎంత మంది కి ఇచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందనేది రైతులందరికీ తెలుసు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. రైతులు బీజేపీ , బి ఆర్ఎస్ చట్రంలో పడద్దు. మాటమీద నిలబడే ప్రభుత్వం మాది ఒకేసారి రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నం. ప్రతిపక్షాలు లోన్లు మాఫీ కాలేదని అబద్ధాలు ఆడుతున్నారు. కేటీఆర్ నిన్న సిరిసిల్ల మాట్లాడుతూ పాప4న్న విగ్రహం పెట్టాలి అంటున్నారు.. యేస్ మేము పాపన్న విగ్రహం పెడతాం . 10 ఏళు ,, మీరు అధికారంలో ఉండి పాపన్న విగ్రహం ఎందుకు పెట్టలేదు . 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కే గ్యాస్ అందిస్తున్నాం..ఎవరికైనా రాకపోతే మండల కార్యాలయాల్లో కరెక్షన్ చేసుకోవాలి. త్వరలోనే రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు ,ఇంది రమ్మ ఇళ్లు ఇస్తాం. ఆర్టీసి చరిత్రలోనే గతంలో ఎప్పుడూ లేని విధంగా నిన్న ఒకరోజే 64 లక్షల మంది ప్రయాణం చేశారు..టికెట్ ద్వారా 15 కోట్ల ఆదాయం వచ్చింది.. ఆర్టీసి సిబ్బందికి ధన్యవాదాలు ,అభినందనలు..ఆర్టీసి నష్టాల నుండి క్రమంగా గట్టెక్కుతున్నం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తుంటే మహిళలను అవమాన పరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదు.. ఓ వైపు ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నారు. గతంలో కేపి కాలనిలో దళితులకు ఉచిత విద్యుత్ ఇస్తుంటే మీటర్లు లా. మా ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 10 ఏళ్లు అధికారంలో ఉండి బీజేపీ ఈ రాష్ట్రానికి దేశానికి ఏం చేసిందో చెప్పాలని అన్నారు.కెసిఆర్ ట్యూనింగ్ ,కిషన్ రెడ్డి మ్యూజిక్ ఇద్దరు కలిసి కాంగ్రెస్ నీ విమర్శిస్తే మీకు మీరే అవమానపర్చుకున్నట్లె. ఇద్దరు కలిసి వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో 8 దాటలేదు. రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో మా ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం. సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టీ తీరుతాం. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేసే ధైర్యం ఉందా. సెక్రటేరియట్ ముందు ఎవరి విగ్రహం తొలగించలేదు .ఎవరిని ఇబ్బంది పెట్టలేదు.. కేటీఆర్ ఆయన విగ్రహం పెట్టుకోవాలనుకున్నారో ఏమో. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ. కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. సాంకేతిక టెక్నాలజీ విప్లవాన్ని తెచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ. త్వరలోనే అట్టహాసంగా సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెడతాం. సోనియా గాంధీ రాలేకపోవడం వల్లే ఈరోజు రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభం కాలేదు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహ పనులు పరిశీలించా. బరా బర్ సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెడతామని అన్నారు.

# భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు






నిజామాబాద్, ఆగస్టు 20 ( **లోకంతీరు**) : గత కొన్ని రోజుల నుండి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా, రానున్న ఐదు రోజులు మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి సిబ్బందిని సమాయత్తం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై వర్క్ షాప్ ఏర్పాటు, ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. జిల్లాలో వర్షాల వల్ల నెలకొని ఉన్న పరిస్థితుల గురించి సంబంధిత శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన కుండపోత వర్షానికి జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ కమాన్ వద్ద వర్షపు జలాలు నిలిచిపోయి ఒకింత ఇబ్బందులు ఎదురైన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సాధారణ జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వంటివి వాటిల్లకుండా చూడాలన్నారు. వర్షపు జలాలు రహదారుల పై నుండి ప్రవహించే సమయాలలో లెవెల్ వంతెనలు, కాజ్ వేలు, ఇతర సమస్యాత్మక ప్రాంతాల మీదుగా రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా వాహనాలను దారి మళ్లించాలని సూచించారు. వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు నీట మునగడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, కరెంటు స్తంభాలు కూలితే వాటి పునరుద్ధరణ పనులను తక్షణమే జరిపించాలని ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్ ను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణ స్థాయిలోనే ఉందని అన్నారు. అయినప్పటికీ వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా రానున్న ఐదు రోజులలో భారీ వర్షాలు కురిస్తే, వర్ష ప్రభావిత ప్రాంతాల నుండి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని అధికారులకు హితవు పలికారు. కాగా, ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సీసీఎల్ఏ వెబ్సైట్ (www.ccla.telangana.gov.in ద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోందని అన్నారు. దీనిపై జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారితో వర్క్ షాప్ నిర్వహించి, వారి నుండి సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పంపించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు. ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చొరవ చూపాలని, వారం పది రోజుల్లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, వైద్యారోగ్య, రెవెన్యూ, ఇరిగేషన్, ట్రాన్స్కో, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

బుధవారం 21-08-2024

## సవాల్ విసురుతున్న మంకీ పాక్స్....

ప్రపంచానికి మంకీపాక్స్ కొత్త సవాల్ విసురుతోంది. ఆఫ్రికా దేశాల్లో హఠాత్తుగా కేసులు పెరిగిపోవడం, మిగిలిన దేశాలకు కూడా ఇది చాపకింద నీరులా వేగంగా వ్యాపిస్తుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. డబ్ల్యూహెచ్ఓ ఈ తరహా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడం రెండేళ్లలో ఇది రెండోసారి. 2022లో కూడా మంకీ పాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీగా డబ్ల్యూహెచ్ఓ ప్రకటించింది. ఎం-పాక్స్‌గా పిలిచే మంకీ పాక్స్ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపించడంతో అటు ఆఫ్రికా దేశాలతో పాటు ఇటు ప్రపంచ దేశాలు గజగజ వణికిపోతున్నాయి.కరోనా తర్వాత అంతటి రేంజ్ లో భయానకంగా ఈ వ్యాధి మారింది. మంకీపాక్స్ వైరస్ ప్రపంచ దేశాలకు విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. తాజాగా ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ ఏజెన్సీ తెలిపిన లెక్కల ప్రకారం జనవరి నుంచి ఆఫ్రికాలో ఎంపాక్స్ కేసులు 18,737కు చేరినట్లు, మృతుల సంఖ్య 541కు చేరినట్లు తెలుస్తోంది. తొలుత ఆఫ్రికాకే పరిమితమైన ఈ ప్రాణాంతక వైరస్ క్రమంగా ప్రపంచమంతా వేగంగా వ్యాపిస్తోందని, అప్రమత్తంగా లేకుంటే ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికలు జారీ చేసింది. గతంలో కూడా మంకీపాక్స్ వైరస్ వెలుగు చూసినప్పటికీ ఈసారి మరింత ప్రమాదకరంగా మారే ప్రమాదం పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది . ఆఫ్రికా దేశాలతో పాటు మన పక్క దేశం పాకిస్థాన్‌లోనూ ఎంపాక్స్ కేసులు గుర్తించినట్లు డబ్ల్యూహెచ్ఓ ప్రకటించడంతో టెన్షన్ మరింత ఎక్కువైంది.మంకీ పాక్స్ వ్యాధి ఆఫ్రికా దేశాల్లో దశాబ్దాలుగా ఉంది. మరీ ముఖ్యంగా కాంగో దేశంలో ఈ వ్యాధి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. 1970లో తొలిసారి ఈ వ్యాధి ఆ దేశంలో వెలుగుచూసింది. కాంగోకు చెందిన 9 నెలల బాలుడికి మంకీ పాక్స్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. ఇది ప్రపంచంలో ఓ మనిషికి సోకిన తొలి మంకీ పాక్స్ వైరస్ కేసు. వాస్తవానికి పరిశోధనల కోసం తీసుకొచ్చిన కోతుల్లో మొట్టమొదటిసారి ఈ వ్యాధిని 1958లో డెన్మార్క్‌లో గుర్తించారు. అందుకే దీనికి మంకీ పాక్స్ అని పేరు పెట్టారు. మంకీపాక్స్ కేసు 2022లో మన దేశంలో కేరళలో కూడా ఒకటి నమోదైంది. జంతువుల నుంచి మనిషికి.. మనిషి నుంచి మనిషి ఈ వైరస్ వ్యాపిస్తుంది. కోతులు, ఉడతలు, ఎలుకలు కొరకడం, గోళ్లతో గీకడం, వాటికి దగ్గరగా ఉండటం, లేదా సరిగ్గా ఉడకకుండా వాటిని తినడం ద్వారా ఈ వైరస్ వాటి నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. ఆఫ్రికా దేశాల్లో తొలినాళ్లలో వేటగాళ్లు ఎక్కువగా ఈ వైరస్ బారినపడినట్లు గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి.దశాబ్ధాలుగా మంకీ పాక్స్ వస్తూ పోతూ కాంగో సహా ఆఫ్రికా దేశాల్లో జనానికి ప్రత్యక్ష నరకం చూపుతోంది. పాత వ్యాధి కొత్త రూపు సంతరించుకొని ఇప్పుడు యావత్ ప్రపంచ దేశాలను భయపెడుతోంది. గతేడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కాంగోలో 27వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. 1100 మరణాలు సంభవించాయి. మంకీపాక్స్ అనే వైరస్ నుంచి ఈ వ్యాధి ప్రబలుతోంది. ఈ కేసులు పెరుగుతుండటంతో ఇది కూడా కోవిడ్ తరహాలో ప్రాణాంతకంగా మారే అవకాశముందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ప్రస్తుతం మనిషి నుంచి మనిషికి ఈ ఎం పాక్స్ వైరస్ అత్యంత వేగంగా విస్తరించడం యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. గర్భిణి మహిళ ఈ వైరస్ బారినపడితే.. గర్భాశయంలోని శిశువుకు కూడా ఈ వైరస్ వ్యాపించే అవకాశముంది. సెక్స్ కారణంగా ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదు. అయితే వైరస్ బారినపడి చర్మపు పగుళ్లు ఉండిన వ్యక్తితో మరో వ్యక్తి చర్మం రాపిడి జరిగితే వైరస్ వ్యాపించే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారు.జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, అలసట, వాపుతో పాటు చీము నిండిన పొక్కులు ఎంపాక్స్ వైరస్ సోకిన వ్యక్తుల్లో సాధారణ లక్షణాలుగా కనిపిస్తాయి. ఈ పొక్కులు ముఖంపై మొదలై క్రమంగా శరీరమంతా విస్తరిస్తున్నాయి. సాధారణంగా ఈ పరిస్థితి రెండు నుంచి నాలుగు వారాలు ఉంటోంది. ఏ చికిత్స తీసుకోకున్నా అది తగ్గిపోతుంది కానీ.. ఆ తర్వాత దాని వల్ల రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కొన్ని సందర్భాల్లో అది ఏకంగా మరణానికీ దారితీస్తుండటం ఆందోళన కలిగించే అంశం. మరీ ముఖ్యంగా రోగనిరోధకశక్తి తక్కువ ఉండేవాళ్లు, అప్పటికే కొన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ వైరస్ బారిన పడితే ఇక కోలుకోవడం కష్టంగా మారుతోంది.కొన్నేళ్లుగా ఆఫ్రికా దేశాలకు మాత్రమే పరిమితమైన ఈ వ్యాధి.. ఇప్పుడు ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తూ ప్రపంచ దేశాలను హడలెత్తిస్తోంది. ప్రస్తుతం ఈ వ్యాధి ప్రభావం 116 దేశాలపై ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే 15,600 మంకీ పాక్స్ కేసులు నమోదవ్వగా 537 మంది మృతి చెందారు. ఇప్పటి వరకు తూర్పు, పశ్చిమ, మధ్య ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఎం-పాక్స్ ఇప్పుడు అమెరికా, యూరోప్‌కు కూడా వ్యాపించింది. స్వీడన్, పాకిస్థాన్ దేశాల్లోనూ తొలి పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అయితే భారత్‌లో ప్రస్తుతం ఈ కేసులు ఏవీ నమోదుకాలేదు.ప్రస్తుతం ఈ వ్యాధికి ఎటువంటి చికిత్స లేదు. లక్షణాలను బట్టి చికిత్స అందించడం ప్రస్తుతానికి ఉన్న మార్గం. స్మాల్ పాక్స్ కోసం రూపొందించిన మూడు వ్యాక్సిన్స్ మంకీపాక్స్ నివారణకు కూడా కూడా ఆమోదించారు. అయితే వీటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంకా ధృవీకరించలేదు. ఇప్పుడు ఎం-పాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడంతో దీనిపై పరిశోధనకు, వైద్య సాధనాల అందుబాటు పెంచేందుకు నిధుల వెసులుబాటు పెరుగుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎం పాక్స్ కేసులతో ప్రపంచ దేశాలు అలెర్ట్ అయ్యాయి. ఇతర దేశాల నుంచి తమ దేశానికి ఈ వైరస్ సోకకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నాయి. మంకీ పాక్స్ కేసులతో అప్రమత్తమైన చైనా.. తమ దేశానికి వచ్చేవారికి స్క్రీనింగ్ టెస్టులు చేస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా మంకీ పాక్స్ వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇటు భారత ప్రభుత్వం అప్రమత్తమైంది.

# భారత్ బంద్ ను విజయవంతం చేయాలి



కామారెడ్డి జిల్లా అగష్టు 20 లోకంతీరుసుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 21న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం చేయాలని డిమాండ్ మాల మహానాడు పిలుపునిచ్చారు. ఇన్ని రోజులు అన్నదమ్ముల మాదిరిగా కలిసిమెలిసి ఉన్న మాల, మాదిగల మధ్య విభజించు పాలించు అనే నినాదంతో వర్గీకరణను బిజెపి ప్రభుత్వం తెరపైకి తేవడం జరిగిందన్నారు. భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటో తేదీన ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని రాష్ట్రాలకు అధికారం కల్పించడానికి కామారెడ్డి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీలు ఎడ్ల రాజు, సూతారి సుధాకర్ లు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజెపి బహుజన వర్గాలకు రాజ్యాధికారం వస్తే మాటలు సాగవనే ఉద్దేశంతో వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలతో తీర్పును ఇచ్చారు. ఈ తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నందువల్ల అన్ని రాష్ట్రాల్లోని మాలలు, మాల ఉపకులాలు నష్టపోతున్నారు. మాలలు మాలో ఉపకలాలకు జనాభా లెక్కించి వారికి జనాభా, ధామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలలు మాల ఉపకులాలు కలిసి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. దీనిని వెంటనే గమనించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోవాలన్నారు. నేడు జరిగే ఆగస్టు 21 తారీఖున వర్తక వాణిజ్య, బార్ అసోసియేషన్, విద్యాసంస్థలు, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటల్లు, ఫార్మా అండ్ డ్రగ్స్ ఏజన్సీలు, ఆర్టీసీ యాజమన్యం, ఆటో యూనియన్, సామాన్య ప్రజలు అందరు కలిసి భారత్ బంద్ కు మద్దతు ఇచ్చి బంద్ విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మాల, మాల ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని భారత్ బంద్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ మిసాల సత్యం, జిల్లా అధ్యక్షులు కంకణాల రమేష్, కో కన్వీనర్ సంగి రాజలింగం, మిసాల భూపతి, రాజు, సుతారి భూమేష్, మిసాల శంకర్, ఎడ్ల భాను, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం సిగ్గుచేటు..?

### ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి



రామారెడ్డి, ఆగస్టు 17 (లోకం తీరు)రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్యని బి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి,రామారెడ్డి మాజీ సర్పంచ్ పడిగల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాలాలి సాయ గౌడ్ ఖండించారు. శనివారం సాయంత్రం మాట్లాడుతూ గత పది ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో, అనుకోకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పట్టుమని పది నెలలు కాకముందే గుండా రాజ్యం తేవాలని చూడడం సిగ్గుచేటని వారు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో కూడా అధికారం కోసం హైదరాబాదులో అమాయక ప్రజల ప్రాణాలు తీసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయ అన్నారు.రైతు రుణమాఫీ చేసే చేతగాని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హరీష్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేసే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రంలో కేవలం 30 శాతం మంది కి కూడా రుణమాఫీ కాలేదని వారు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ముందు రుణమాఫీ చేయడానికి ప్రయత్నించాలని సూచించారు. రైతులకు రుణమాఫీ చేసే చేతగాని దద్దమ్మ పార్టీ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం మంచిది కాదన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం ఏర్పడ్డ విభేదాలే ఈ దాడులకు కారణమని అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజ్యం నడిపించడానికి ప్రయత్నిస్తే బారాసా కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో గంజి సతీష్ గుప్తా, మద్దికుంట మాజీ ఎంపీటీసీ రాజేందర్, లింబాద్రి నాయక్, గ్రామ అధ్యక్షుడు గొలుసుల లింగం,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర టూరిజం చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత

### విద్యార్థిని అభినందించిన పాఠశాల బృందం






కామారెడ్డి జిల్లా రాజంపేట ఆగస్టు 17 లోకంతీరుజిల్లాలోని రాజంపేట మండలం తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కమ్మరి అభిరామ్ 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శనివారం ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోమ్మటి బిక్షపతి, ఉపాధ్యాయుల బృందం అభిరామ్ ను అభినందించారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ స్టేట్ ఇన్నొవేషన్స్ సిల్ ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కమ్మరి అభిరాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిప్ తో కూడిన తాడిపత్రిని కనుక్కున్నాడు. సాధారణంగా గ్రామాల్లో దాన్యమును బయట ఆరబెడుతారు. కానీ వర్షం వచ్చినప్పుడు తాడిపత్రి ఒకవైపు కప్పిన కూడా కింది నుండి కానీ పక్కనుండి గాని నీరు వచ్చి ధాన్యం తడుస్తుంది. అలా తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టడం చాలా కష్టంగా ఉంటుందని, ఈ సమస్య నుండి బయటపడడానికి అభిరామ్ తన ఆలోచనతో మూడు వైపులా జిప్ తో కూడిన తాడిపత్రిని తయారు చేశాడు. మూడువైపులా జిప్ ఉన్న తాడిపత్రిని ఉపయోగిస్తే ధాన్యము తడవదని, ఇది తక్కువ వ్యయం తో కూడుకున్నదని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొమ్మాటి బిక్షపతి మాట్లాడుతూ.. అభిరామ్ ఎప్పు5 ప్రశ్నలు వేస్తూ విన్నుతంగా ఆలోచిస్తాడని, అతను భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఆవిష్కరణలు చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు భగత్, ఆంజనేయులు, చక్రపాణి, వనిత, ఉపాధ్యాయులు దయాకర్, రజిత, ప్రభాకర్, నర్సింహారెడ్డి, అనిత, నర్సింలు, బాలయ్య, ఏఏపీసీ చైర్మన్ లత పాల్గొన్నారు.

# తమ సొసైటీ పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నాం - మాల్ తుమ్మెద సొసైటీ చైర్మన్



కామారెడ్డి జిల్లా ఆగష్టు 20 లోకంతీరుజిల్లాలోని నాగిరెడ్డి పేట మండలం మాల్ తుమ్మెద ప్రాథమిక సహకార సంఘం వ్యవసాయ సహకార సంఘంలో సొసైటీ అధికారులు ఎరువు బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని శనివారం పలు పత్రికల్లో వచ్చిన వార్త కథనాన్ని తాము ఖండిస్తున్నామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దుందిగళ్ళ నరసింహులు, పాలకవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. తమ సొసైటీలో ఐపీఎల్ పొటాష్ 50 కేజీల బస్తాలు 1600 విక్రయిస్తున్నారని చేసిన ఆరోపణలు నిజం లేదని, పొటాష్ బస్తాపై అదనంగా 35 రూపాయలు తీసుకుంటున్నట్లు వచ్చిన వార్త అవాస్తవం అని అన్నారు. ఎమ్మార్పీ రేటుకు తక్కువగానే అమ్మకాలు చేపడుతున్నామని సొసైటీ చైర్మన్ నర్సింలు అన్నారు. రైతు కొనుగోలు చేసిన ప్రతి బస్తాకు తాము రసీదులు అందజేస్తున్నామన్నారు. ఇందులో వచ్చినటువంటి లాభాలు సొసైటీలోని ప్రతి రైతుకు చెందుతాయన్నారు. సొసైటీలో ఎలాంటి చేతివాటం లేదని, సహకార సంఘంలో ఎరువుల బస్తాలు పురుగు మందులు సాధారణ ధరలకు మాత్రమే విక్రయిస్తున్నామని వారు తెలిపారు. సొసైటీ కి వచ్చే ప్రతి రైతు తమ సభ్యుడే నని తాము గౌరవంగా వారితో లావాదేవీలు జరుపుతామని ఎవరితో దురుసుగా ప్రవర్తించ లేదన్నారు. కావాలనే కొందరు తమపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలోసొసైటీ చైర్మన్ దుందిగళ్ల నర్సింలు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపీడీవో, ప్రత్యేక అధికారి

కామారెడ్డి జిల్లా అగష్టు 20 లోకంతీరుజిల్లాలోని సదాశివ నగర్ మండలం భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో సంతోష్ కుమార్ మరియు ప్రత్యేక అధికారితో కలిసి మధ్యాహ్న భోజనం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెను ప్రకారం అందించాలని మధ్యాహ్న భోజనంలో అవకతవకలు లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ ను కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు డబ్బులు రావడం లేదని ఎంపీడీవో సంతోష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి మధ్యాహ్న భోజనం డబ్బులు వచ్చే విధంగా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజనం ఎలా వండుతున్నారని, రుచిగా ఉంటుందో లేదో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రుచిగానేవండుతున్నారని మెను ప్రకారం వంట వండుతు న్నారని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, మధు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కామారెడ్డి జిల్లా రాజంపేట ఆగస్టు 20 లోకంతీరుజిల్లాలోని రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన లకావర్ మల్లేష్ తండ్రి దీప్ సింగ్, వయసు 27, కులం ఎస్టీ వృత్తి వ్యవసాయం భార్య భర్తల గొడవలో పురుగుల మందు సోమవారం తగినాడు. చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మధ్యా హ్నం సుమారు ఒంటి గంట సమయంలో మరణించారు. భార్యా భర్తల కలహాల వల్ల కుటుంబ సమస్యలతో గొడవపడి మనస్థాపానికి గురై పురుగుల మందు త్రాగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇట్టి విషయంపై రాజంపేట పోలీస్ స్టేషన్‌లో కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు.

# మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో రైతు నేస్తం



కామారెడ్డి జిల్లా రాజంపేట ఆగస్టు 20 లోకంతీరురాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నూతన మండల వ్యవసాయ అధికారిణి సునీత రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి మండల కేంద్రానికి బదిలీల్లో నూతనంగా మండల వ్యవసాయ అధికారిని సునీత రాణి విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా వరి పంటలో అక్కడక్కడ మోగి పురుగు (కాండం తొల్చు పురుగు) గమనించారు. మోగి పురుగు గమనించిన వెంటనే కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఒక ఎకరానికి 8 -10 కిలోలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4 జి గుళికలు 7-8 కిలోలు ఇసుకలో సమనంగా కలిపి సాయంత్రం వేళల్లో చల్లుకోవాలని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే కార్టప్ హైడ్రోక్లోరైడ్ ( 50% ఎస్ పి) మందును 2 గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పొలం అంతా సమానంగా పిచికారి చేయాలని అన్నారు. మొక్కజొన్న పంటలో ఆకులు ముదురు నీలి రంగు లోకి మారిపోతాయి. కావున లోపం గమనించిన వెంటనే డి ఏ పి పోషక ఎరువును 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే ఎరువుల యాజమాన్యం కలుపుతీత క్రమక్రమంగా చేయడం వల్ల చీడపీడల ఉధృతి తగ్గునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు నూతనంగా వచ్చిన వ్యవసాయ విస్తరణ అధికారులు శిల్ప, రజిత తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన తంగలపల్లి స్వాతికి ఘన సన్మానం



కామారెడ్డి జిల్లా బీబీపేట ఆగస్టు 20 లోకంతీరు జిల్లాలోని బిబిపేట మండల కేంద్రానికి చెందిన తంగలపల్లి స్వాతి డాక్టరేట్ పట్టా పొందినందుకు తెలంగాణ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. సంతోష్ గౌడ్ బృందం ఘనంగా సన్మానించారు .అనంతరం డా. సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ విశ్వవిద్యాలయంలో పి.జీ లో కెమిస్ట్రీ లో ఇన్స్పైరింగ్ ఫెల్లోషిప్ సాధించారన్నారు.అనంతరం కెమిస్ట్రీ విభాగంలోని ప్రొఫెసర్ డాక్టర్ నీళ్ళ చంద్ర కిరణ్ పర్యవేక్షణలో డి ఎం ఎ పి ( 4 డైమిథైల్ అమైనో పిరిడిన్) యొక్క తాత్కాలిక జాతులు వివిధ కార్బన్క్ చర్యలలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటి తయారీ, నిర్మాణ దిగ్విజయం వాటి రసాయన చర్యశీలతను పరిశ్రమలో తక్కువ ఖర్చుతో వాటి యొక్క వినియోగం) అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి గ్రంతంను సమర్పించారు. హైదరాబాద్ ఐఐసీటి కి చెందిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. శ్రీధర్ రెడ్డి ఎక్సామినర్ గా వ్యవహరించి డాక్టరేట్ పట్టాను అందించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న తంగలపల్లి స్వాతిని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పోసు శివ కుమార్, కాశరామ గౌడ్, వెంకటేష్, నిఖిల్, ఆది నందు, చందు, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు అంబేడ్కర్ చిత్రపటం భేటీ



హైదరాబాద్, ఆగస్టు 20("పొద్దు" ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో అంబేడ్కరైట్ ఉద్యమం యువకుల్లో విపరీతంగా విస్తరిస్తున్న తరుణంలో ఉన్నాం. కేవలం ఉద్యమ సమయాల్లోనే గాకుండా కార్యకర్తలు తమ వ్యక్తిగత జీవితంలో సాంస్కృతిక అంశాల్లో కూడా పాత్ర నిర్వహిస్తు ఓ బలీయమైన బహుజనీకరణ చెందుతున్న యుగంలో ఉన్నాం. అయితే జిల్లా నిజమాబాద్ మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలోని అంబేడ్కర్ సంఘంకు చెందిన యువకుడు మల్లూరి విజయకుమార్ మరియు రవళి (వేల్పూర్) ల మధ్య వివాహం గురడి కాపు సంఘ భవనంలో ఆదివారం భవ్యదివ్యంగా జరగింది. ఈ శుభ సందర్భంగా అలిండియా అంబేడ్కర్ యువజన సంఘం (ఎఐఎయుఎస్) వారిచే వధూ వరులకు విశ్వరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ తైలచిత్రం ఖుషిగా భేటీ ఇచ్చి, వారి భవిషత్తు దాంపత్య జీవితానికి సుఖశాంతుల శుభాకాంక్షలు తెల్పారు. ఈ అమూల్యమైన బహుమానం అందజేసిన వారిలో ఎఐఎయుఎస్ మండల నాయకులు జర్నలిస్ట్ అంగులి మాలజీ, మామిడి రాజు ఉన్నారు. వీరికి తోడుగా పాలెం గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం సమస్త యువక బృందం కూడా పాల్గొని, నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తిమ్మాపూర్లో బౌద్ధ శ్రావణ పౌర్ణమిపై ప్రవచనం



నిజమాబాద్ ఆగస్టు 20("పొద్దు" ప్రతినిధి) బౌద్ధ సంప్రదాయంలో "వర్షావాసం" (జూలై మాసం నుంచి ప్రారంభం) అనేది చాలా ప్రాముఖ్యత చెందిన మాసం. తదనంతరం శ్రావణ (ఆగస్టు) మాసం అనేది బౌద్ధ బిక్షువులకు ఉపాసకులలకు ముఖ్యమైనదని అన్నారు. తథగాత్ గౌతమ బుద్ధుడు సుత్తా పీఠికను అంటే తమ ధమ్మాన్ని శ్రమానులకు మరియు గృహస్తులకు బోధించిన సందేశ మాసంగా బుద్ధిస్తులు గుర్తిస్తారన్న విషయాన్ని భంతే ధమ్మరక్షిత ప్రవచించారు. సోమవారం ఉదయం జిల్లా నిజమాబాద్ తిమ్మాపూర్ గ్రామ శివార్లలో ఉన్న మోక్షానంద బుద్ధ విహార్లో శ్రావణ మాసం యొక్క విశిష్టతలపై పాళీ భాష పండితులు భంతే ధమ్మరక్షిత గారు ప్రజలకు బోధించారు. ఇకముందు మాట్లాడుతూ ప్రతి గృహస్తుడు నిత్యజీవితంలో శాంతి సమృద్ధి ధర్మబద్ధంగా జీవించాలంటే బౌద్ధ ధమ్మని ఎలా పాటించాలి, సమాజంలో ధర్మాన్ని ఎలా ప్రచారం చేయాలనే అంశాల్ని సవిస్తరంగా ఆయన వివరించారు. అనంతరం ముంబై నుంచి విచ్చేసిన బహుజన నేత నాగ్ సేన్ మాలజీ తన తండ్రి మరణానంతరం బౌద్ధ సంప్రదాయం ప్రకారం భిక్షువులకు ఇచ్చే ప్"చివార్ దానం" (వేసుకునే కాషాయ వస్త్రాలు) భంతేజీకి బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కరైట్ నేతలైన మూగ ప్రభాకర్, జాంభవ చమార్, రాంపూర్ రత్నాకర్, మామిడి రాజేందర్, జర్నలిస్టులైన సమ్రాట్ అశోక్, అంగులి మాలజీ పాల్గొన్నారు.

## కొలకత్తా మహిళ డాక్టర్ హత్యకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలి

ముంబై : ఆలిండియా డెమోక్రాటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఎఐడిఎస్ఓ) ఆధ్వర్యంలో కొలకత్తా లోని ఆర్‌జి కర్ ఆసుపత్రి నందు మహిళా ట్రైనీ డాక్టర్‌పై జరగిన పాశవిక లైంగిక దాడి క్రూర హత్యకాండ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం ముంబై తూర్పు కాందివలి ఇ.ఎస్.ఐ.ఎస్ హాస్పిటల్ వద్ద యువ విద్యార్థి సంఘాలు ప్లేకార్డులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐడిఎస్ఓ ఆలిండియా సెక్రటేరియట్ సభ్యుడు చందన్ సంత్రా మాట్లాడుతూ హత్యలో పాల్గొన్న నేరస్తులకు కఠినాతి కఠిన శిక్ష విధించాలని, మమత బెనర్జీ ప్రభుత్వం సరైన రీతిలో వ్యవహరించాలి, పురుషా ఆధిపత్య సమాజం నశించాలి, ఇలాంటి ఘటనలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి, వైద్య రంగానికి ఇరవై శాతం బడ్జెట్ కేటాయించాలి, డాక్టర్లకు సిబందికి అన్ని రకాల సౌకర్యాలు, పటిష్టమైన సంరక్షణ కల్పించాలి, ఘటనపై తక్షణమే నిష్పక్షపాతంగా ఇన్వెస్టిగేషన్ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి ధర్నా ఆందోళనలో ఎఐడిఎస్ఓ ముంబై యూనిట్ నాయకులు గోబింద్ మౌర్య, నాయకురాలు నీలం ప్రసాద్, ఆలిండియా డెమోక్రాటిక్ యూత్ ఆర్గనైజేషన్ ముంబై యూనిట్ నేత దత్తా కాజ్లె, ఆలిండియా ఎం.ఎస్.ఎస్ కార్యకర్తలచే రాష్ట్ర కేంద్ర సర్కార్ల మహిళ వ్యతిరేక తీరు విధానాలకు విరుద్ధంగా నినాదాలతో అక్కడి పరిసరాలు మారుమోగాయి.





# సిద్ధరామయ్య అమాయకుడు.. బీజేపీ రాజకీయ డ్రామా చేస్తోంది: ముడా స్కామ్‌పై డీకే శివకుమార్



న్యూఢిల్లీ: మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూకుంభకోణం ఆరోపణలు కర్ణాటకలో ప్రకంపనలు రేపుతున్నాయి. ఈ కేసులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అడ్డంగా బుక్కయ్యారు. ముడా నుంచి తన భార్యకు అనుచితంగా లబ్ధి కలిగించినట్లు సీఎంపై ఆరోపణలున్నాయి. దీంతో కుంభకోణం వ్యవహారంలో ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ అనుమతి ఇవ్వడంతో కర్ణాటక కాంగ్రెస్ ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ క్రమంలో సీఎం పదవికి సిద్ధు రాజీనామా చేయాలంటూ డిమాండ్లు వెల్లువెతుతున్నాయి.బీజేపీ సైతం సిద్ధరామయ్య రాజీనామా చేయాలంటూ ఒత్తిడి పెంచుతోంది. ఈ అంశంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌మరోసారి స్పందించారు. సిద్ధరామయ్య అమాయకుడని.. ఈ అంశంలో బీజేపీ రాజకీయ డ్రామాకు తెరలేపిందని వ్యాఖ్యానించారు. ఇండియా టుడే టీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో శివకుమార్ మాట్లాడుతూ.. 'సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేసే ప్రశ్నే లేదు. దేశంలోని చట్టం మా ముఖ్యమంత్రిని కాపాడుతుంది. సిద్ధరామయ్య అమాకుడు. ఈ అంశంలో బీజేపీ రాజకీయ డ్రామా చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ మొత్తం ముఖ్యమంత్రికి సపోర్ట్‌గా ఉంది. సీఎం తప్పు చేశాడని నిరూపించడానికి ఎలాంటి ఆధారాలూ లేవు' అని శివకుమార్ తెలిపారు.మరోవైపు తనపై ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ అనుమతి ఇవ్వడాన్ని సిద్ధరామయ్య ఇటీవలే హైకోర్టులో సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును ఈ నెల 29న విచారణకు జాబితా చేసింది. కేసు విచారణ వరకు మధ్యంతర ఉత్తర్వులు అమలులో ఉంటాయని పేర్కొంది. ఈ సందర్భంగా సమాధానం చెప్పాలని ప్రతివాదులను కోర్టు కోరింది.బీజేపీ నేతలు, హక్కుల కార్యకర్తల ఆరోపణల ప్రకారం.. మైసూరు శివారులోని కెసరె గ్రామంలో సిద్ధరామయ్య భార్య పార్వతమ్మకు 3 ఎకరాల 16 గుంటల భూమి ఉంది. అయితే, అవసరాల దృష్ట్యా ఆ భూమిని సేకరించిన ప్రభుత్వం.. దానికి బదులుగా నగరం లోపల అత్యంత ఖరీదైన ప్రాంతాలుగా చెప్పుకొనే విజయనగర్, దట్టగల్లీ, జేపీ నగర్, ఆర్టీ నగర్, హంచయా-సతాగల్లీలో సిద్ధరామయ్య కుటుంబానికి 38,283 చదరపు అడుగుల భూమిని కేటాయించింది. 50:50 నిష్పత్తిలో (పడావు పడ్డ ఒక ఎకరా తీసుకొంటే, అభివృద్ధి చేసిన అర్ధ ఎకరం ఇవ్వడం) ఈ కేటాయింపు జరిగింది. అయితే, కెసరెలోని భూములతో పోలిస్తే మార్కెట్ ధర అతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సిద్ధరామయ్య కుటుంబానికి ఆ భూములను కేటాయించాలని ఎవరు సిఫారసు చేశారని బీజేపీ నేత ఆర్ అశోక్ నిలదీశారు.క్యాబినెట్ అనుమతి లేకుండా భూములు కేటాయించే అధికారం ఎవరికి ఉంటుందని, ముఖ్యమంత్రికి తెలియకుండానే రూ. 4 వేల కోట్ల విలువజేసే ఇంత పెద్ద కుంభకోణం జరిగిందా? అని ఆయన ప్రశ్నించారు. ముడా భూకుంభకోణంలో సిద్ధరామయ్య కొడుకు యతీంద్ర పాత్ర ఉన్నదని, ఆయనే దీనికి అసలు సూత్రధారని బీజేపీ ఎమ్మెల్సీ హెచ్ విశ్వనాథ్ ఆరోపించారు. ఈ స్కామ్ మూలంగా వేల కోట్లు పక్కదారి పట్టాయని ముగ్గురు హక్కుల కార్యకర్తలు ప్రదీప్ కుమార్, టీజే అబ్రహం, స్నేహమయి కృష్ణ.. లోకాయుక్త పోలీసులు సహా గవర్నర్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే గవర్నర్ సీఎంపై విచారణకు అనుమతినిచ్చారు.

# మమతా సర్కార్ పై సుప్రీం సీరియస్



న్యూఢిల్లీ, ఆగస్టు 20,కోల్‌కతాలోని ప్రభుత్వ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో మహిళా వైద్యురాలిపై అత్యాచారం మరియు హత్య కేసుపై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. సూమోటోగా తీసుకున్న కేసును విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలు పని ప్రదేశాల్లోనే భద్రత లేకపోయే వారికి సమానత్వం ఎక్కడ వస్తుందని ప్రశ్నించారు. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ.. కోల్‌కతా అత్యాచారం కేసును హైకోర్టు విచారిస్తోందని తెలుసు కానీ ఈ దుర్ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఓ వైద్యుల భద్రతకు సంబంధించిన అంశం కావడంతో సూమోటోగా తీసుకొని విచారిస్తున్నాం అని అన్నారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ కూడా ఆలస్యంగా దాఖలయ్యింది. ఆ ఎఫ్ఐఆర్‌లో హత్య ప్రస్తావన ఉందా?. కేసును ఆత్మహత్యగా చెబుతున్నప్పుడు ప్రిన్సిపాల్ ఏమి చేస్తున్నారనేది అతిపెద్ద ప్రశ్న" అని చీఫ్ జస్టిస్ అడిగారు. దీనిపై విచారణ చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ తన విచారణకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును కోర్టు ముందు ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దర్యాప్తు స్థితిని కూడా తెలియజేయాలని సూచించింది. అనంతరం కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో యువ వైద్యుల దుస్థితి గురించి మాట్లాడారు. వాళ్ల పరిస్థితి ఏం బాగాలేదని అన్నారు. వారంతా ఇంటర్న్‌లు, రెసిడెంట్ డాక్టర్లు అన్నింటికంటే ముఖ్యంగా మహిళా డాక్టర్లు అని తెలుసున్నారు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్. యువ వైద్యుల్లో చాలా మంది 36 గంటల పాటు పని చేస్తున్నారని తెలుస్తోంది. అక్కడ కూడా సరైన వసతులు భద్రత లేదనేది సమాచారం. సురక్షితమైన పని పరిస్థితులు కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యల కోసం జాతీయ ప్రోటోకాల్ డెవలప్ చేయాల్సి ఉంది. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ లేకుండా వారు ఉద్యోగాలకు వెళ్లలేని దుస్థితి ఉదంటే మనం వారి సమానత్వాన్ని నిరాకరిస్తున్నామని అన్నారు. ఇది చాలా తీవ్రమైన విషయమన్నారు చీఫ్ జస్టిస్. వీటన్నింటిపై నేషనల్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి చూస్తున్నాం. సీనియర్ మరియు జూనియర్ వైద్యుల భద్రత కోసం దేశవ్యాప్తంగా అనుసరించాల్సిన విధివిధానాలను ఈ టాస్క్‌ఫోర్స్ సూచిస్తుంది. అన్నారు. ప్రిన్సిపల్ ప్రవర్తనపై అనుమాలు ఉన్నా.. అతడిని వెంటనే మరో కాలేజీకి ఎలా నియమించారని సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ఇక ఎఫ్ఐఆర్ నమోదు కూడా ఆలస్యమైంది. మృతదేహాన్ని అంత్యక్రియలకు అప్పగించిన మూడు గంటల తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎందుకు నమోదు చేయాల్సి వచ్చింది? ఆసుపత్రి అధికారులు, కోల్‌కతా పోలీసులు అప్పటిదాకా ఏం చేస్తున్నారు అంటూ ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. ఇక పలు మీడియా సంస్థల తీరుపై కూడా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలి ఫొటో, పేరును ఎలా ప్రచురిస్తారంటూ ప్రశ్నించింది. అలాగే వ్యవస్థలో ఉన్న కొన్ని లోపలపై కూడా ధర్మాసం పలు కీలక ప్రశ్నలను సంధించింది. మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లేనని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత రోజుల్లో చాలా మంది యంగ్ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తు న్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరమని కోర్టు వెల్లడించింది. ఇందుకోసం వెంటే ఓ జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ గ్యాస్ట్రాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సర్జన్ వైస్ అడ్మిరల్ ఆరే సరిన్ తదితరులు సభ్యులుగా ఉంటారని ధర్మాసనం తెలిపింది. రెండు వారాల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని నేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. మరోవైపు డాక్టర్ల విధుల బహిష్కరణతో చాలా మంది రోగులు ఇబ్బందిపడుతున్నారని, తక్షణమే తమ నిరసనలు విరమించాలని డాక్టర్లకు సుప్రీంకోర్టు విజ్ఞప్తి చేసింది. అనంతరం ఈ విచారణను సుప్రీంకోర్టు గురువారానికి వాయిదా వేసింది.

### విధుల్లో చేరాలని వైద్యులకు సుప్రీంకోర్టు రిక్వస్ట్

దయచేసి విధులకు రండి... దేశ ప్రజల తరఫున వైద్యులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు. "మీ భద్రతపై దేశం మొత్తం ఆందోళన చెందుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం. మమ్మల్ని నమ్మండి. రోగులు నష్టపోతున్నారు. కచ్చితంగా మీ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సేవలు రద్దు చేయడం సరికాదు. మీరు విధుల్లోకి రండి" అని సీజేఐ విజ్ఞప్తి చేస్తున్నారు.

# 12 ఏళ్లు ... 550 కిలోలు తగ్గాడు

దుబాయ్, ఆగస్టు 20, ఉండాల్సిన దానికంటే అధికంగా ఉంటే అది ఏదైనా ప్రమాదమే. అందుకే ఏదైనా మితంగా ఉండాలని పెద్దలంటుంటారు. అయితే ఇతడి విషయంలో ఆ పదం తప్పిపోయింది. ఫలితంగా ప్రపంచంలోనే అత్యంత బరువైన వ్యక్తిగా అతడు పేరు పొందాల్సి వచ్చింది. ఏకంగా 610 కిలోల భారీ శరీరంతో ప్రపంచంలోనే అత్యంత బరువు ఉన్న వ్యక్తిగా అతడు రికార్డ్ సృష్టించాడు. అంతటి బరువు ఉండడంతో ఆరోగ్యం అత్యంత విషమంగా ఉండేది. మూడు సంవత్సరాలు పాటు అతడు మంచానికే పరిమితం అయ్యాడు. విపరీతమైన బరువు వల్ల కనీసం తన వ్యక్తిగత పనులు కూడా చేసుకోలేకపోయేవాడు. ప్రతి చిన్న పనికి కూడా కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల మీద ఆధారపడేవాడు. అయితే అతని దుస్థితిపై మీడియాలో విపరీతమైన కథనాలు ప్రసారమయ్యాయి. ఆ విషయం సౌదీ అరేబియా రాజు అబ్దుల్లా చెవికి చేరింది. దీంతో ఆయన రంగంలోకి దిగాడు.అలా 610 కిలోల బరువు ఉన్న వ్యక్తి పేరు ఖలీద్ బిన్ మొహ్సిన్ షరీ. అతడి పరిస్థితి తెలుసుకున్న సౌదీ అరేబియా రాజు 30 మంది ప్రఖ్యాతమైన వైద్య నిపుణుల బృందాన్ని అతని వద్దకు పంపించాడు. ఏకంగా రాజు పంపించడంతో వారు యుద్ధ ప్రాతిపదికన చికిత్స మొదలుపెట్టారు. అతడిని ప్రత్యేకమైన మంచం మీద పడుకోబెట్టారు. లిఫ్ట్ ద్వారా రియాజ్ ప్రాంతంలోని కింగ్ ఫహద్ మెడికల్ సిటీకి తరలించారు . అక్కడ అతడికి గ్యాస్ట్రిక్ బైపాస్ సర్జరీ చేయించారు. చాలాకాలం పాటు అదరికి ప్రత్యేకమైన ఆహారం అందించారు. వ్యాయామం చేయించారు. విస్తృతంగా చికిత్స అందించారు.. ఫలితంగా మొదటి ఆరు నెలల్లో ఖలీద్ 305 కిలోల బరువు తగ్గాడు. తర్వాత అతడు ఆరోగ్యం మరింత మెరుగెందుకు వైద్యులు ఫిజియోథెరపీ చేయించారు. అలా దాదాపు 12 సంవత్సరాల తర్వాత అంటే 2023 చివరి నాటికి అతడు 63.5 కిలోల బరువుకు చేరుకున్నాడు. ఏకంగా 546.5 కిలోల బరువు తగ్గాడు. బరువు తగ్గిన తర్వాత ఇన్ని రోజులపాటు అదనంగా పెరిగిన అతడి చర్మాన్ని తొలగించేందుకు వైద్యులు అనేక రకాల శస్త్ర చికిత్సలు చేశారు. ప్రస్తుతం అతడు ఫిట్ గా ఉన్నాడు. బరువు తగ్గడంతో అతడు నవ్వుతూ కనిపిస్తున్నాడు. దీంతో అతనికి వైద్యులు స్మైలింగ్ పర్సన్ అనే బిరుదు ఇచ్చారు.అధికంగా బరువు ఉన్నప్పుడు ఖలీద్ తీవ్రంగా ఇబ్బంది పడేవాడు. శ్వాస తీసుకోవడం కూడా అతనికి కష్టం అయ్యేది. తినడానికి కూడా ఇబ్బంది పడేవాడు. మంచంలో పడుకుని ఉండటం వల్ల అతని వీపు భాగానికి గాయాలయ్యాయి. దీనికి తోడు చర్మం విపరీతంగా పెరగడంతో.. అనేక వ్యాధులతో సతమతమయ్యేవాడు. ఒకానొక దశలో చనిపోతే బాగుండు అనే నిర్ణయానికి వచ్చాడు. సౌదీ రాజు అతనిపై ప్రత్యేకంగా దృష్టి సారించి.. చికిత్స అందేలా కృషి చేశారు. వాస్తవానికి ప్రపంచంలో ఈ స్థాయిలో బరువు తగ్గిన వ్యక్తి మరొకరు లేరు. బరువు తగ్గడం కోసం వైద్యులు చెప్పిన నిబంధనలను ఖలీద్ తూచా తప్పకుండా పాటించాడు. ప్రత్యేకమైన ఆహారం తీసుకున్నాడు.

## వంద మందికి ఒకే డాక్టర్.. నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో గర్భిణుల అవస్థలు



హైదరాబాద్ : ప్రజా పాలన పేరుతో అబద్ధాలను ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేస్తున్నాది. రేవంత్ రెడ్డి పాలనలో ఇన్నాళ్లు కరెంట్, సాగు, తాగు నీళ్లు లేక అల్లాడిన ప్రజలు నేడు వైద్యం అందక అరిగోస పడుతున్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో సర్కారు దవాఖానలు మెరుగైన వసతులతో కార్పొరేట్ హాస్పిటల్స్‌ను తలదన్నేలా వైద్య సేవలు అందించాయి. అదంతా గతం. కానీ, నేడు పరిస్థితులు మారిపోయాయి. సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న సోయి ప్రజల కష్టాలపై లేకపోయింది.సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. చివరికి వైద్యం అందక గర్భిణులు సైతం ఇబ్బంది పడుతున్నారు. తాజాగా నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్‌లోడాక్టర్లు లేక గర్భిణులు అవస్థలు పడ్డారు. ఇద్దరు డ్యూటీ డాక్టర్లకు గాను.. ఆన్ డ్యూటీలో ఒకరే డాక్టర్ విధులు నిర్వహించారు. చెకప్ కోసం దాదాపు 100 మంది గర్భిణులు వచ్చారు. అయితే డ్యూటీ డాక్టర్ 20 మంది పేషంట్లను చూసి ఓపీ సేవలు నిలిపివేశారు. దీంతో వైద్యం అందక, ఓవైపు ఎండ వేడి, ఉక్కపోతలతో గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి మెరుగైన వైద్యం అందించాలని వారు కోరుతున్నారు.

## మోదీ ఏకపక్షంగా వ్యవహరించే రోజులకు కాలం చెల్లింది : లేటరల్ రిక్రూట్‌మెంట్‌పై జైరాం రమేష్ ఫైర్




యూపీఎస్సీ లేటరల్ రిక్రూట్‌మెంట్‌పై మోదీ సర్కార్ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేష్ విమర్శలు గుప్పించారు. గత పదేండ్లుగా ప్రధాని మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఇప్పుడు ఆయన వాస్తవాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని, ఇష్టారీతిన వ్యవహరించే రోజులకు కాలం చెల్లిందని అన్నారు.45 ఉన్నతోద్యోగ ఖాళీలను యూపీఎస్సీ ప్రకటించిందని, ఇవి సలహాదారుల పోస్టులు కాదని జైరాం రమేష్ పేర్కొన్నారు. సంయుక్త కార్యదర్శులు, డైరెక్టర్లు, సెక్రటేరియట్ హోదా కలిగిన పోస్టుల రిక్రూట్‌మెంట్ చేపట్టారని, వీటి భర్తీలో రాజ్యాంగ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని అన్నారు. లేటరల్ ఎంట్రీ రిజర్వేషన్లకు ముగింపు పలికే ప్రక్రియకు తెరతీయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పౌర అధికారుల వ్యవస్థలో అగ్నివీర్‌ను ప్రవేశపెట్టడం వంటిదని వ్యాఖ్యానించారు.సాయుధ దళాల్లో అగ్నివీర్‌ను ప్రవేశపెట్టడం ద్వారా దేశ భద్రతతో కాషాయ పాలకులు చెలగాటమాడారని, ఇప్పుడు పౌర అధికార వ్యవస్థతో చెలగాటమాడేందుకు ప్రయత్నిస్తున్నారని జైరాం రమేష్ దుయ్యబట్టారు.అందుకే ఇది రాజ్యాంగంపై దాడి అని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే సహా ఇతర రాజకీయ నేతలు ఆందోళన వ్యక్తం చేశారని ఆయన గుర్తుచేశారు. ఇది ఐఏఎస్, ఇతర పౌర అధికార వ్యవస్థను ప్రైవేటీకరణ చేయడమేనని, లేటరల్ ఎంట్రీ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని తాము కోరుతున్నామని అన్నారు. లేటరల్ ఎంట్రీ పథకంపై దేశవ్యాప్తంగా ఆగ్రహం ఎదురవుతున్నదని ఈ జనాగ్రహాన్ని మోదీ ఎదుర్కోవాలని ఆయన పేర్కొన్నారు.

## సికింద్రాబాద్ లో భారీ వర్షం

### తప్పని అవస్థలు

హైదరాబాద్ : సికింద్రాబాద్,రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి సికింద్రాబాద్, బేగంపేట, రాంగోపాల్ పేట, మోండా మార్కెట్, బన్సీలాల్ పేట్, పద్మారావు నగర్,సీతాపల్ మండి, బౌద్ధ నగర్,అడ్డగుట్ట తోపాటు కంటోన్మెంట్ మారేడ్ పల్లి, కార్ఖనా, .బోయిన్ పల్లి, తిరుమల గిరి పలు ఏరియాల్లో భారీ వర్షం కురిసింది. బేగంపేట, బ్రాహ్మణ వాడి,, ప్రకాష్ నగర్, సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్..నాలా బజార్ మోకాళ్ళ లోతు వరకు వచ్చిన వరద నీటితో స్థానికులు అవస్థలు పడుతున్నారు ప్రభుత్వ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వల్లనే ఇలాంటి ఇబ్బందులకు గురవుతున్నారని మోండామార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక మండిపడ్డారు. తాము ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించినట్టు కార్పొరేటర్ అన్నారు ఇకనైనా జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రాపాలి దృష్టి సారించి ఎమర్జెన్సీ కోటా కింద నిధులు మంజూరు చేసి ఇబ్బందులు తొలిగేవిధంగా చూడాలని కోరుతున్నట్టు అన్నారు.



# సినిమా తీరు

## గోపిచంద్ బాలీవుడ్ ప్రాజెక్ట్.. రంగంలోకి మరో స్టార్ యాక్టర్




టాలీవుడ్‌లో మన మాస్ దర్శకులు బాలీవుడ్‌లో కూడా తమదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటి వరకు రణబీర్ కపూర్‌తో సందీప్ రెడ్డి వంగ సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ లిస్ట్‌లో మరో దర్శకుడు గోపీచంద్ మలినేని చేరారు. ఆయన బాలీవుడ్ స్టార్ హీరో సన్నీ డియోల్‌తో కలిసి పాన్ ఇండియా సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై మంచి హైప్ ఉండగా, తాజాగా మేకర్స్ మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్‌ను అందించారు. ఈ సినిమాలో సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, తాజాగా మరో బాలీవుడ్ స్టార్ రణదీప్ హూడా కూడా ఈ సినిమాలో చేరారు. రణదీప్ హూడా తన పాత్ర గురించి ప్రత్యేకమైన వివరాలు తెలియకపోయినా, ఈ సినిమా కోసం ఒక కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. రణదీప్, సన్నీ డియోల్ కాంబినేషన్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించబోతున్నాడు, అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం చేపట్టిన ఈ సినిమా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతుంది. గోపీచంద్ మలినేని ఈ సినిమాతో బాలీవుడ్‌లో తన ఎంట్రీ ఇస్తుండటంతో, ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్ 22 నుంచి ప్రారంభమవుతుంది. సినిమా యూనిట్ అందిస్తున్న అప్డేట్స్ చూస్తుంటే, ఇది గోపీచంద్ మలినేని కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్ అవుతుందని అనిపిస్తుంది. గోపీచంద్ మలినేని ఎలాంటి సినిమా చేసిన కూడా అందులో మాస్ మసాలా కమర్షియల్ ఎలిమెంట్స్ గట్టిగా ఉంటాయి అని చెప్పవచ్చు. ఇక బాలీవుడ్ సినిమాలో కూడా యాక్షన్ ఎలిమెంట్స్ ను గట్టిగానే చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. అసలైతే ఇంతకుముందు గోపీచంద్ రవితేజతో ఒక సినిమా చేయాలనుకున్నాడు. అయితే ఎందుకో ఆ ప్రాజెక్టును పక్కన పెట్టి మళ్ళీ సన్నీ డియోల్ తో కొత్త ప్రాజెక్టును మొదలుపెట్టారు. ఇంతకుముందు గోపీచంద్ మలినేని బాలకృష్ణతో వీర సింహారెడ్డి అనే సినిమా చేసిన విషయం తెలిసిందే. ఆ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద 100 కోట్లకు పైగా కలెక్షన్స్ అందుకని అతని కెరీర్ కు మరింత బూస్ట్ ఇచ్చింది. ఇంతకుముందు క్రాక్ సినిమాతో కూడా సాలీడ్ సక్సెస్ అందుకున్నాడు. వరుస కమర్షియల్ సక్సెస్ లతో గోపీచంద్ తన మార్కెట్ ను పెంచుకుంటూ వెళ్తున్నారు. ఇక ఇప్పుడు ఈ బాలీవుడ్ ప్రాజెక్టుతో కూడా మరో స్థాయికి వెళ్లాలని అనుకుంటున్నాడు. మరి అతనికి ఈ కొత్త ప్రాజెక్టు ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి.

## అర్షద్ వార్సీ వ్యాఖ్యలపై సుధీర్ బాబు కౌంటర్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ని ఉద్దేశించి బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. కల్కిలో ప్రభాస్ పాత్రని ఉద్దేశించి అదొక జోకర్ రోల్ అని...ప్రభాస్ తనకి జోకర్ లా కనిపించాడని సంచలన వ్యాఖ్యలు చేసాడు. దీంతో ప్రభాస్ అభిమానులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. టాలీవుడ్ నుంచి పలువురు సెలబ్రిటీలు ఇప్పటికే స్పందించారు. ఈ నేపథ్యంలో తాజాగా యంగ్ హీరో సుధీర్ బాబు కూడా వార్సీ వ్యాఖ్యలపై కౌంటర్ వేసాడు. 'నిర్మాణాత్మ కంగా విమర్శించినా పర్వాలేదు. కానీ ఇలా తప్పుగా మాట్లాడవద్దు. వార్సీలో వృత్తినైపుణ్యం లోపించింది. ప్రభాస్ స్థాయి చాలా పెద్దది. అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండకూడదు' అని అన్నారు. ప్రభాస్ కి మద్దతుగా ఇప్పటికే నిర్మాత అభిషేక్ అగర్వాల్, సాయికుమార్ ఎస్ కె.ఎన్ నిలిచారు. అర్షద్ వార్సీ వ్యాఖ్యల్ని ఖండించి తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లుగా ఆగ్రహం వ్యక్తం చేసారు. అయితే ఇది సరిపోదు. ఇంకా టాలీవుడ్ నుంచి చాలా మంది స్పందించాల్సి ఉంది. అర్షద్ వార్సీ ఈ వ్యాఖ్యలు చేసి కొన్ని గంటలవుతుంది. కొంతమందే స్పందించారు. చెప్పాలనుకున్న వాళ్లంతా ఓపెన్ గా తమ అభిప్రాయాల్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. అయితే వార్సీ వ్యాఖ్యలపై ఇంకా ప్రభాస్ గానీ, అతని కుటుంబ సభ్యులుగానీ స్పందించలేదు. అలాగే ఇండస్ట్రీలో ఆయన సన్నిహితులు కూడా ఎలాంటి రిప్లై ఇవ్వలేదు. ప్రస్తుతం ప్రభాస్ మళ్లీ షూట్ లో బిజీ అయ్యే పనిలో ఉన్నారు. ఇటీవలే హనురాఘవపూడితో 'ఫౌజీ' చిత్రాన్ని పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. అలాగే మారుతితో 'రాజాసాబ్' షూట్ ని పూర్తి చేయాల్సి ఉంది.

## అందానికే మరో అందం....



## ఈ చిన్న సినిమా కోసం సుక్కు, బన్నీ..


విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధాన పాత్రలో నటించిన 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా విడుదలకు ముందు బుధవారం (ఆగస్టు 21న) హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. సినిమా లక్ష్మణ్ కార్య దర్శకత్వంలో రూపొందింది. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ బ్యానర్లపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య ఈ చిత్రాన్ని నిర్మించారు. దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత ఈ సినిమాను సమర్పిస్తున్నారు. రావు రమేష్ కథానాయకుడిగా ఉన్న ఈ సినిమాలో, అంకిత్ కొయ్య కూడా ఓ కీలక పాత్రలో నటించాడు. దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ, "ఈ సినిమాలో రావు రమేష్ తనయుడిగా అంకిత్ నటించాడు. అల్లు అర్జున్ బ్లాక్ బస్టర్ సినిమాల్లోని కొన్ని సన్నివేశాలను రీ క్రియేట్ చేస్తూ 'మేడం సార్ మేడం అంతే' పాటను ప్రత్యేకంగా తెరకెక్కించాం" అని తెలిపారు.








ఈ చిత్రంపై అంచనాలు పెరగడానికి కారణం, సినిమా కథ వినూత్నంగా ఉండటమే కాకుండా, రావు రమేష్ యొక్క నటనకు ఇప్పటికే మంచి పేరు రావడం. ఒక పవర్‌ఫుల్ కథను ఆవిష్కరిస్తూ వచ్చిన ఈ సినిమాకు టీజర్, ట్రైలర్ కూడా మంచి స్పందన తెచ్చాయి. ఇక ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అల్లు అర్జున్, సుకుమార్ వంటి స్టార్ వ్యక్తులు పాల్గొనటం వల్ల సినిమా పై మరింత హైప్ పెరిగింది. ఈ వేడుకను అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా దర్శకుడు లక్ష్మణ్ కార్య, ఇటీవల ప్రమోషన్లలో మాట్లాడుతూ, సినిమాకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా, తన మొదటి సినిమా "హ్యాపీ వెడ్డింగ్"లోని అనుభవాలను ఎలా ఉపయోగించుకున్నారో వివరించారు. "హ్యాపీ వెడ్డింగ్" నుంచి నేర్చుకున్న పాఠాలు ఈ సినిమాకు మార్గదర్శకమయ్యాయని, తన దృశ్యకావ్యాన్ని మరింత మెరుగుపరిచినట్లు తెలిపారు. ఈ చిత్రం కథకు కూడా ఆసక్తికరమైన నేపథ్యం ఉంది. రంగంలోకి మరో స్టార్ యాక్టర్ లక్ష్మణ్ తన నిజ జీవితంలోని ఓ సరదా అనుభవాన్ని కథగా మార్చుకున్నట్లు తెలిపారు. "ఒకసారి నా ఖాతాలో 80 వేల రూపాయలు జమ అయ్యాయి. ఎవరు పంపించారో తెలియక చాలా ప్రయత్నించాను. ఆ అనుభవం నాకు ఓ కథగా మారింది" అని ఆయన చెప్పారు. అలాగే, సుకుమార్ గారి సతీమణి తబిత, ఈ చిత్రానికి సమర్పకురాలిగా ఎలా వచ్చారన్నదానిపై కూడా ఆయన వివరించారు. తబిత గారు తన భార్య ద్వారా పరిచయం అయ్యారని, సినిమా కథ తెలుసుకున్న తర్వాత పూర్తి సపోర్ట్ ఇచ్చారన్నారు. "సుకుమార్ గారు మా సినిమా చూసి ప్రశంసించారు" అని దర్శకుడు అన్నారు.





## 2 ఓవర్లలో 60 పరుగులు.. పాస్ట్ బౌలర్‌ను చితక బాదిన బ్యాటర్లు.. చెత్త రికార్డ్‌లో టాప్ ప్లేస్



ఒకే ఓవర్లో 36 పరుగులు కాదు.. 39 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ గురించి మీరు వినే ఉంటారు. అయితే, ఇక్కడ ఓ బౌలర్ రెండు ఓవర్లలో 60 పరుగులు ఇచ్చి వార్తల్లో నిలిచాడు. అతను అంతర్జాతీయ క్రికెటర్ కావడం కూడా విశేషం. వెస్టిండీస్‌లోని కేమన్ ఐలాండ్‌లో జరిగిన మ్యాక్స్ 60 టీ10 లీగ్‌లో నెదర్లాండ్స్ బౌలర్‌లోగాన్ వాన్ బీక్ 60 పరుగులు చేశాడు. అది కూడా 12 బంతుల్లోనే కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జోష్ బ్రౌన్ కరీబియన్ టైగర్స్ జట్టులో 23 బంతుల్లో 5 సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. నిక్ హాబ్సన్ 12 బంతుల్లో 4 భారీ సిక్సర్లు, 3 ఫోర్లతో 40 పరుగులు చేశాడు. ఈ ఇద్దరి చేతిలో బలైన లోగాన్ వాన్ బీక్ తొలి ఓవర్‌లోనే 24 పరుగులు ఇచ్చాడు. ఆ తర్వాత, లోగాన్ వాన్ బీక్ మళ్లీ బౌలింగ్‌కు దిగడంతో 3 సిక్స్‌లు, 3 ఫోర్లు, 2 నో బాల్‌లు, ఒక వైడ్, 4 పరుగులతో మొత్తం 36 పరుగులు ఇచ్చాడు. దీంతో అతను కేవలం 2 ఓవర్లలో 60 పరుగులు ఇచ్చాడు. ఫలితంగా కరేబీయన్ టైగర్స్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన గ్రాండ్ కేమన్ జాగ్వార్స్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 88 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో కరేబీయన్ టైగర్స్ జట్టు 65 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంతకుముందు న్యూజిలాండ్‌లో జరిగిన సూపర్ స్మాష్ టీ20 లీగ్‌లో లోగాన్ వాన్ బీక్ 5 బంతుల్లో 33 పరుగులు చేసి వార్తల్లో నిలిచాడు. ఈ మ్యాచ్ చివరి 4 ఓవర్లలో 33 పరుగులు చేయాల్సి ఉంది. ఈ సమయంలో దాడికి దిగిన వాన్ బీక్ 33 పరుగులు ఇచ్చి వెల్లింగ్టన్ జట్టు ఓటమికి కారణమయ్యాడు. ఇప్పుడు 60 పరుగులతో వాన్ బీక్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. లోగాన్ వాన్ బీక్ నెదర్లాండ్స్ జట్టులో శాశ్వత సభ్యుడు. ఇప్పటికే 33 వన్డేలు ఆడి 46 వికెట్లు పడగొట్టాడు. 30 టీ20 మ్యాచ్‌లు ఆడి 36 వికెట్లు కూడా తీశాడు. నెదర్లాండ్స్ తరపున వాఅఎ ప్రపంచకప్, ు20 ప్రపంచకప్ ఆడిన ఆటగాళ్లలో లోగాన్ వాన్ బీక్ కూడా ఒకడు. కేవలం 12 బంతుల్లోనే 60 పరుగులు చేసి వార్తల్లో నిలిచాడు.

## టీమిండియా చాన్స్ మిస్.. ఐపీఎల్ మెంటర్‌గా వెటరన్ పేసర్



ఐపీఎల్ 18వ సీజన్ కోసం ఫ్రాంచైజీలు ఇప్పటికే కసరత్తులు మొదలెట్టాయి. కొత్త హెడ్‌కోచ్‌లతో పాటు బ్యాటింగ్, బౌలింగ్ కోచ్‌ల ఆధ్వర్యంలో కప్పు కొట్టాలనే కసితో ఉన్నాయి. ఈ నేపథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ కూడా కొత్త మెంటర్ కోసం అన్వేషిస్తోంది. వెటరన్ పేసర్ జహీర్ ఖాన్ తో ఆ పోస్టును భర్తీ చేయాలని లక్నో ఫ్రాంచైజీ భావిస్తోంది. ఈ విషయమై జహీర్‌తో చర్చలు కూడా జరుపుతోంది. ఒకవేళ అన్నీ కుదిరితే ఈ వరల్డ్ కప్ హీరో లక్నో జట్టుకు మెంటర్ అవ్వడం ఖాయం. భారత జట్టు పేసర్లలో అగ్రగణ్యుడైన జహీర్ ఖాన్ 2011 వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం అతడు ఐపీఎల్లో ముంబై ఇండియన్స్‌కు బౌలింగ్ కోచ్‌గా సేవలందించాడు. ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్న జహీర్ ఈమధ్య టీమిండియా బౌలింగ్ కోచ్‌గా ఎంపికవుతాడనే వార్తలు వినిపించాయి. అయితే.. గంభీర్ మాత్రం మొండి పట్టుతో మోర్కెల్‌ను తన టీమ్‌లో చేర్చుకున్నాడు. దాంతో, జహీర్‌కు చాన్స్ దక్కలేదు. అందువల్ల ఈ యార్కర్ కింగ్‌ను తమ మెంటర్‌గా నియమించుకోవాలని లక్నో పావులు కదుపుతోంది. ప్రస్తుతం లక్నో కోచింగ్ సిబ్బందిలో జస్టన్ లాంగర్(హెడ్‌కోచ్), ఆడమ్ వోజెస్, లాన్సే క్లుసేనర్, జాంటీ రోడ్స్(ఫీల్డింగ్ కోచ్)లు ఉన్నారు. టీమిండియా తరపున జహీర్ 92 టెస్టులు, 200 వన్డేలు, 17 టీ20లు ఆడాడు. ఇక ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్లు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లతో సెంచరీ కొట్టాడు.

## వావ్.. ఈ ఒక్క డైట్ తో ఇన్ని సమస్యలు పోతాయా?

అందరికీ అన్ని రకాల ఆహారాలు సరిపడవు. కొందరు కొన్ని రకాల ఆహార పదార్థాలు తింటే అసహనానికి గురి అవుతారు. అంటే మోషన్ పెట్టడం, వాంతులు వస్తుంటాయి. కొందరికి కొన్ని పదార్థాలు అంటే అలెర్జీ ఉండవచ్చు. కొందరికి పాలు, పాలతో తయారు చేసిన పదార్థాలంటే అస్సలే ఇష్టం ఉండదు. వారు వాటిని తీసుకుంటే వాంతులు చేసుకుంటారు. అలాంటి వారికి, అలాగే పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఎలిమినేషన్ డైట్ చక్కని ఎంపిక. దీని వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అలాగే శరీరానికి అవసరమయ్యే పోషకాలు అందుతాయి. ఎలిమినేషన్ డైట్ అంటే ఏమిటి? పేరులో ఉన్నట్టుగా ఆహారాన్ని ఎలిమినేట్ చేయడం. అంటే మీకు కొన్ని రకాల ఆహార పదార్థాలు తింటే అసౌకర్యంగా అనిపిస్తే వాటిని చాలా చాలా తక్కువగా తినడం లేదా మొత్తనికే తినకుండా ఉండిపోవడం. తర్వాత మీలోని లక్షణాలను గమనించేందుకు తిరిగి వాటిని మీ భోజనంలో జోడించడం. ఇది 5-6 వారాలు మాత్రమే ఉంటుంది మరియు సున్నితమైన గట్, ఆహార అసహనం లేదా ఆహార అలెర్జీ ఉన్నవారికి వారి లక్షణాలకు ఏ ఆహారాలు దోహదం చేస్తున్నాయో గుర్తించడంలో సహాయపడటానికి ఉపయోగించబడుతుంది. ఆ విధంగా, ఎలిమినేషన్ డైట్ ఉబ్బరం, గ్యాస్, డయేరియా, మలబద్ధకం మరియు వికారం వంటి లక్షణాలను తగ్గిస్తుంది. మీ శరీరం బాగా తట్టుకోలేని ఆహారాన్ని మీరు విజయవంతంగా గుర్తించిన తర్వాత, భవిష్యత్తులో ఏవైనా అసౌకర్య లక్షణాలను నివారించడానికి మీరు దానిని మీ ఆహారం నుండి తీసివేయవచ్చు. ఇది ఎలా పని చేస్తుంది? మీకు ఇబ్బంది కలిగించే కొన్ని ఆహారాలను తగ్గించడం ద్వారా కొన్ని వారాల పాటు మీ ఆహారాన్ని మార్చాల్సి ఉంటుంది. సమస్య నొప్పి, మంట, తలనొప్పి లేదా అతిసారం వంటిది కావచ్చు. సమస్య తొలగిపోయిన తర్వాత.. కొన్ని రోజులకు ఆ ఆహారాన్ని తిరిగి తినడం ప్రారంభించాలి. తద్వారా నిజంగా ఆ పదార్థం వల్లే మీకు సమస్య ఏర్పడిందా లేదా అని స్పష్టంగా తెలుస్తుంది. ఎంత సమయం పడుతుంది? ఆహారం వల్ల కలిగే లక్షణాలు సాధారణంగా మీ ఆహారాన్ని మార్చిన 4 వారాలలోపు కనిపించకుండా పోతాయి. ఆ లక్షణాలు 8 వారాల తర్వాత కూడా ఆగకపోతే, ఆ ఆహారాలు కారణం కాదని భావించాలి. ఇది పరీక్ష లేదా చికిత్సా? పరీక్ష అలాగే చికిత్స.. ఎలిమినేషన్ డైట్ లో రెండూ ఉంటాయి. మీరు ఏ ఆహారాలు ఏవైనా ఉంటే, మీరు వదిలించుకోవాలనుకుంటున్న సమస్యను గుర్తించడానికి మొదట దాన్ని ఉపయోగించండి. అప్పుడు మీరు వాటిని పరిమితం చేయండి లేదా మీ ఆహారం నుండి వాటిని తగ్గించండి.

ఎలిమినేషన్ డైట్ వల్ల ఏం తెలుస్తుంది? ఆహారం అలెర్జీలు, గ్లూటెన్ అసహనం (ఉదరకుహర వ్యాధి), లాక్టోస్ అసహనం, దీర్ఘకాలిక నొప్పి, అలసట, ఇర్రిటేబుల్ బోవెల్ సింగ్రోమ్, మానసిక స్థితి మరియు శ్రద్ధ రుగ్మతలు మరియు ఇతర పరిస్థితులను నిర్ధారించడానికి మరియు చికిత్స చేయడానికి సాధ్యమయ్యే మార్గంగా ఉపయోగించబడింది. ఇది ఎలా తయారు చేయబడింది? మీరు ఆహారాన్ని గుర్తించినప్పటికీ, అది మీకు ఎందుకు ఇబ్బంది కలిగిస్తుందో తెలుసుకోవడం కష్టం. అది ఆహారమేనా? లేదా దానిని పెంచడం, ప్రాసెస్ చేయడం లేదా రుచి కోసం చేసిన విధానం? మాంసాన్ని నిరోధించడం మీకు కష్టమైతే, సేంద్రీయంగా పెరిగిన లేదా నైట్రేట్‌లు లేకుండా తయారు చేసిన వాటిని ప్రయత్నించండి లేదా గ్రీజులో వేయించడానికి బదులుగా బ్రైల్ లేదా గ్రిల్ చేయండి. జాగ్రత్తగా పరీక్షించడం ద్వారా, మీరు మీ లక్షణాలను వదిలించుకోవచ్చని మరియు మీరు ఇష్టపడే వాటిని తినవచ్చని మీరు కనుగొనవచ్చు. ఇంటోలెరెన్స్ లేదా అలెర్జీ? ఇంటోలెరెన్స్ అంటే మీరు ఒక నిర్దిష్ట ఆహారానికి సున్నితంగా ఉంటారు లేదా మీ శరీరాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టం. అలెర్జీ ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుంది మరియు అనాఫిలాక్సిస్ అని పిలువబడే ప్రాణాంతక ప్రతిచర్యకు దారితీస్తుంది. వ్యత్యాసాన్ని చెప్పడం చాలా కష్టం, కాబట్టి ఖచ్చితంగా మీ వైద్యునితో మాట్లాడండి. డైట్ ఉపయోగించడానికి కారణాలు డైరీ మీ గ్యాస్, డయేరియా మరియు ఉబ్బరం కలిగిస్తుందని మీరు అనుకుంటే, ఎలిమినేషన్ డైట్ దానిని నిర్ధారించడంలో సహాయపడుతుంది. ఆ లక్షణాలు ఉదరకుహర వ్యాధి వల్ల కూడా సంభవించవచ్చు. మీరు ఈ పరిస్థితిని కలిగి ఉంటే మరియు గోధుమలు మరియు గ్లూటెన్ పడు తుం దా? దీర్ఘకాలిక నొప్పి కి మూల కారణం వాపు. ముఖ్యంగా చక్కెరను కలిగి ఉన్నవి లేదా స్తంభింపచేసిన పిజ్జా లేదా మైక్రోవేవ్ డిన్నర్లు వంటివి ఎక్కువగా ప్రాసెస్ చేయబడినవి. మీకు అలా చేసే ఆహారాన్ని మీరు అవాయిడ్ చేస్తే లేదా పరిమితం చేస్తే, మీరు మంచి అనుభూతిని పొందడం గమనించవచ్చు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.